COMMUNIST PARTY OF INDIA (MARXIST)
Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

తేది: 23.10.2022

**శ్రీయుత కె చంద్రశేఖర్‌రావు గారు**
రాష్ట్ర ముఖ్యమంత్రి
తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాదు.

**విషయం :ఆర్టీసీలో సిసిఎస్ మరియు పిఎఫ్ సంస్థల బకాయిలను వెంటనే చెల్లించాలని, యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేయాలని,కార్మికులపై యాజమాన్యం వేధింపులు ఆపేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ..**

**ఆర్యా**

ఆర్టీసీ సంస్థ రక్షణ, ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సెప్టెంబర్ 3న పార్టీ తరపున వినతి పత్రాన్ని మీకు సమర్పించాము. అనంతరం ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. సెప్టెంబర్ 23న సమస్యలపై చర్చించడం జరిగింది. పెండింగ్‌లో ఉన్న ఐదు డి ఎ లలో రెండింటిని ఈనెల జీతంతో అమలు చేస్తామని, సకలజనుల సమ్మె కాలం జీతం చెల్లింపు, ఉద్యోగ విరమణ చేసిన వారి టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపునకు నిర్ణయించడం అభినందనీయం. అలాగే ఆర్టీసీ కార్మికులకు బకాయి ఉన్న రెండు వేతన ఒప్పందాల్లో ఒకదాన్ని నిర్ణయించడానికి మునుగోడు ఎన్నికల కోడ్ నుండి మినహాయింపు కావాలని ఎన్నికల కమిషన్ కోరుతూ లేఖ రాయడం సంతోషం. ఎలక్షన్ కమిషన్ అనుమతించిన వెంటనే కార్మిక సంఘాలతో చర్చించి గౌరవప్రదమైన వేతన ఒప్పందాన్ని అమలు చేయాలని కోరుతున్నాను.

ఆర్టీసీ కార్మికులు నిర్వహించుకుంటున్న సిసిఎస్‌కు చెల్లించాల్సిన బకాయిలతో పాటు, పిఎఫ్ ట్రస్ట్‌కు చెల్లించాల్సిన బకాయిలను కూడా చెల్లించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని, ఆర్టీసీ యాజమాన్యపు వేధింపులను అరికట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఆర్టీసీలో కార్మిక సంఘాలపై వున్న ఆంక్షలు తక్షణమే ఎత్తివేయాలని కోరుతున్నాను.

అభివందనములతో

**(తమ్మినేని వీరభద్రం)**
రాష్ట్ర కార్యదర్శి